
# ★ సుధ ★

రచన: శ్రీమతి ఆదిభట్లలక్ష్మి

(గత సంచిక తరువాయి)



'ఏదో ఆలోచిస్తున్న సుబ్బారావుగారు, ఆ...నిజం... నే వెళ్ళొస్తా నువ్వూ సుధా కలసిరండి, అంతవరకూ నే వుండలేను అంటూ, మనవణ్ని చూడాలనే ఆరాటంలో చెప్పేసుకొని బయలుదేరారు నర్సింగ్ హోమ్‌కి.

'ఇల్లంతా కలయచూస్తూ ఏమో పెద్దూ, సుధా, ఎక్కడున్నావ్ అంటూ చుట్టూ తిరుగుతున్న మధుని చూసి, ఏమిటిరా ఏమైంది? అంది సుధ' బాత్రూంలోంచి వస్తూ.

'అక్కకి కొడుకు...అని' వాక్యం పూర్తిచేయకుండానే_

'అబ్బ ఎంత చల్లనిమాట చెప్పావురా, అంటూ వీపు మీద ఒక్కటిచరిచి, కూర్చో ఐదునిమిషాలు, నేనూ వస్తా అంటూ, వంట ఇంట్లోకి వెళ్ళి రెండు కప్పులు హార్లిక్స్ తనకూ, మధుకూ, అని హాల్లోకి వచ్చిన సుధకి ఎదురుగా శ్రీధర్‌ని చూసి, ఒక్కసారి చకితమై మీరొచ్చారా అంటూ, తన కప్పు అతని కందించేసింది.

'ఊ_తొందరగా పదండి బాబుని చూద్దాం' అన్నాడు శ్రీధర్ సుధ వైపు చిలిపిగా చూస్తూ. ఈ మధ్య ఏదోవిధంగా సుధ, శ్రీధర్ కలియటంవల్ల క్రొత్తదనం సడలింది.

'శ్రీధర్ కూడా తమతో వస్తున్నాడంటే ఇంకా హుషారెక్కువయింది సుధకు' తొందరగా లోపలికివెళ్ళి ఎంతో అందంగా తయారయి, చక్కటి షిఫాన్ చీర కట్టుకుంది.

ముగ్గురూ ఇల్లు తాళంవేసికొని నర్సింగ్ హోమ్‌కి బయలుదేరారు.

ఒకరిప్రక్క ఒకరు నడుస్తూ ముందుకు వెళుతున్నారు, రోడ్డుక్రాస్ చెయ్యటంతో శ్రీధర్ సుధకు ప్రక్కగా వచ్చేశాడు. తనకి మరీ అంత దగ్గరగా శ్రీధర్ రావటం సుధకి ముచ్చెమటలూ పోసాగాయి.

'మీరిద్దరూ నడుస్తూ వుండండి', ఒక్క ఇంజక్షన్ కొనుక్కొస్తా, అంటూ ఎదురుగా వున్న మెడికల్ స్టోర్‌లో దూరాడు.

ఇద్దరూ మౌనంగా నడుస్తున్నారు.

'శ్రీధర్ చిలిపిగా చూసాడు క్రీగంట సుధ వైపు'

అతను తననే చూస్తున్నాడని గుర్తించిన సుధ, ఏమిటీ ఇతని ఉద్దేశం, అనుకొంది. వెంటనే 'మరి నీ ఉద్దేశం ఏమిటో' అంతరాత్మ వేసిన ప్రశ్నకు సిగ్గుపడి చిన్నగా నవ్వుకొంది తనలో తనే.

'ఏమిటో చెప్పకుండానే నవ్వేసుకొంటు, అదేమిటో మాకూ చెప్పండి సంతోషిస్తా' అన్నాడు అతి రహస్యం చెపుతున్నట్టు.

---

ఆలోచనలతో అలసిపోయిన ఆమె ఏ అర్ధరాత్రికో నిద్రలోనికి జారుకుంది.

* * * *

ఉదయాన్నే లేచి ఆఫీసుకు వెళ్ళడానికి హడావిడిగా తయారయ్యే అరవింద ఆరోజు ఎవరితోనూ మాట్లాడకుండా మౌనంగా కుర్చీలో కూర్చుని నవల చదువుకుంటున్నాది.

అది గమనించిన రావుగారు 'ఏమమ్మా! ఈరోజు ఆఫీసుకు సెలవుపెట్టేవా? అన్నారు అరవిందకు ఎదుటి కుర్చీలో కూర్చుంటూ.

లేదు. ఇంక వుద్యోగం చేయదలచుకోలేదు. రిజైనిచ్చేసేను. బాధతో ఆమె కంఠం వణికింది.

ఆ మాటకు నిశ్చేష్టులయ్యేరు రావుగారు.

అప్పుడే గదిలోనుంచి వస్తున్న పార్వతమ్మ తెల్లబోయింది.

కాలేజీకి బయలుదేరుతున్న రమేష్ ఆశ్చర్యంతో వీధి గుమ్మందగ్గరే నిలబడి పోయేడు.

'ఏం లేదు'

'కొడుకు రూపం తల్చుకుంటున్నారు కాబోలు' మీలాగే చాలా బాగుంటాడు లెండి.

'చ. ఏమిటామాటలు, మధువస్తాడు వింటే బాగుండదు'

'వినకపోతే పర్వాలేదా'. అన్నాడు కొంటెగా చూస్తూ.

'కోపంగా చూసింది సుధ'

'మీరు కోపంలోకూడా చాలా బాగుంటారే, సారీ ఏ మనుకోకండేం, అతనిచెయ్యి తాకీతాకనట్లుగా తగిలేసరికి సుధ ఒళ్లు ఒక్కసారి జల్లుమంది.

రూమ్‌లో అడుగుపెడుతున్న ఇద్దర్నీ చూసి, మధు ఏదమ్మా అన్నారు సుబ్బారావుగారు.

'తండ్రి మాటలకు తడబడుతూ, లేదు నాన్నారూ మధు మెడికల్ స్టోరుకి వెళ్ళాడు' అంటూనే సునంద బెడ్ దగ్గర వెళ్లింది.

సునంద ప్రక్కలో బాబు ఎంతో ముద్దుగా, చిన్ని చేతులతో, బుల్లి, బుల్లి కాళ్ళతో ఎర్రగా చూడముచ్చటగా వున్నాడు.

'ఇంతక్రితం శ్రీధర్ అన్నమాటలు చటుక్కున జ్ఞాపకంవచ్చి బుగ్గలు కెంపులయ్యాయి'

శ్రీధర్ సుధ వైపు ఓరగా చూసేడు, ఎంతో అందంగా కనిపించిందా సమయంలో.

* * * *

'ఆవేళ అంతా ఖులాసాగా కబుర్లు చెప్తున్నారు.

'అమ్మా ఆయన మూడవనెల రాగానే వచ్చేయమన్నారు' అంది సునంద.


ఎల్‌టెక్స్

ELTEX

మోటారులు-పంపులు

వ్యవసాయిక, యంత్రపరిశ్రమల అవసరాలకు ఆదర్శప్రాయంగా ఉపకరిస్తాయి.

♦

ఎలెక్ట్రిక్ మోటార్లను, పంపులను
విరివిగా వాడి, సరకు ఉత్పత్తిని
అభివృద్ధి పరచుకోండి.

♦

ఆంధ్రప్రభుత్వము వారిచే తక్కావి
కంతులలో అంగీకరించ బడినది.



తయారుచేయువారు :

Grams : "ELTEX" Phone : 30011 & 34261

ఎల్‌టెక్స్ ఇంజినీరింగ్ కార్పొరేషన్ (ప్రై), లిమిటెడ్.

గణపతి, కోయంబత్తూరు-6.

బ్రాంచి : 331-333, తంబుచెట్టి వీధి, మదరాసు-1 (ఫోన్ 22651)

నం : 34, మునిసిపల్ బిల్డింగ్స్, బోస్ మైదాన్, సేలం-1, ఫోన్ (7152)

డిస్ట్రిబ్యూటర్లు : తూర్పు గోదావరి, శ్రీకాకుళం, వైజాగ్ :-శ్రీ శ్రీనివాస ఎంటర్ ప్రైసస్, రామచంద్రపురం.
తెలంగాణ, కర్నూలు :-కోయమత్తూరు ఇంజినీరింగ్ సర్వీస్, 139, రాష్ట్రపతిరోడు, సికింద్రాబాద్ (ఎ.పి.)

'నీకే మామయ్యన్ని చూడాలని వుంది' అని చెప్పరాదు అన్న సుధ వెప్పుచూస్తూ.

'శేపొద్దున్న పెళ్ళయితే నీకే తెలుస్తుందిలే, నన్ను వెక్కిరించినట్లే కాదు.'

'ఛీ పో... నీకెప్పుడూ వేళాకోళాలే...'

'ఏమిటో నీ తల్లీ దానికి సంభందం చూట్టమే ఆలస్యం అవుతోంది. ఈ ఏడన్నా ఎలాగో అలా చేసెయ్యాలి' అంది సావిత్రమ్మ.

'నీకెందుకమ్మా బెంగ, దాన్ని ఏ డాక్టరో...ఇంజనీరో, మహారాజులా ఎగరేసుకుపోయి చేసుకొంటాడు' మా రాణీగారిని.

'ఆ మాటలకి, డాక్టరనగానే శ్రీధర్ గుర్తుకువచ్చి బుగ్గలు అరుణిమదాల్చాయి. ఏయ్, అక్కా నీకెన్నిసార్లు చెప్పాలేమిటే. మాట్లాడొద్దనీ నువ్వు మాట్లాడే కూడదు అక్కడి[redacted] పారిపోయి తనగదిలోకి దూరి గడియ వేసుకుంది.

శ్రీధర్‌ను తల్చుకుంటూ, తలక్రింద రెండుచేతులు పెట్టుకొని వెల్లాకిల్లా పడుకొంది సుధ.

అబ్బ ఆయన ఎంతబాగుంటారు, ఆ రోజు అతని చిలిపి చూపులూ ఆ కొంటెమాటలు, అన్నీ గుర్తుకువచ్చి గిలిగింతలు పెట్టినట్లయింది.

* * * *

ఆ రోజు సాయంత్రం శ్రీధర్ బలవంతం మీద, మధు, శ్రీధర్ ఇంటికి సుధని కూడా తీసుకొని వెళ్ళాడు.

అమ్మా ఎవరొచ్చారో చూడు అంటూ తల్లిని పిల్చాడు శ్రీధర్.

కొంగుచేతికి తుడుచుకొంటూ హాల్లోకి వచ్చినపార్వతమ్మ, ఎవరూ మధునా, ఎవరో అనుకున్నాను. రా బాబు రా ఆ అమ్మాయి ఎవరు బాబు, అంటూ సుధని ఉద్దేశించి, రా అమ్మా కూర్చో అన్నారు.

'మా అక్కయ్యండి సుధ, అని పరిచయం చేశాడు.

'నమస్కారమండీ' అంది సుధ.

'ఆవిడ అన్ని విశేషాలు అగిడి, అప్పుడప్పుడు వస్తూ వుండమ్మా దగ్గరేకదా, అమ్మనో సారి తీసుకురా అన్నారు' వెళిపోతూంటే బొట్టుపెడుతూ.

'అలాగేనండీ' మీరు కూడా ఒక సారి రండి మా ఇంటికి అంది.

ఓ తప్పకుండా వస్తా అన్నారు.

'రఘురాంగారు వున్నారండ' అనడిగింది సుధ నాలుగువైపులా చూస్తూ.

ఆఫీసునుండివచ్చి ఎక్కడికో వెళ్ళారమ్మా, అతనికింట్లో ఉంటే బేజారు అన్నారు నవ్వుతూ,

'వస్తామండీ' అంటూ శెలవు తీసుకొన్నారు.

* * * *

సుధ ఈమధ్య ఏదోవిధంగా శ్రీధర్ ఇంటికి వెళుతోంది. శ్రీధర్ లేకపోయినా పార్వతమ్మగారు ఎంతో ఆప్యాయంగా పిలుస్తారు. కూర్చోపెట్టుకొని గంటలు తరబడి ఏదోఒకటి మాట్లాడుతూవుంటే సుధ వూకొడుతూ వుంటుంది.

ఎప్పుడైనా వరసగా వెళ్లటం మానేస్తే ఏమ్మా రావటం మానేసావు కోపం వచ్చిందా అంటూ, సుధా నువ్వు రాకపోతే నాకేం తోచదమ్మా, అంటూ వాపోతారు.

'నాలుగయిదుసార్లు పార్వతమ్మే వాళ్లయింటికి వెళ్లి సుధని పంపమని, సావిత్రమ్మ అడగటంతో, సావిత్రమ్మ అక్కడికి వెళ్లినా అందుకే అడ్డుచెప్పలేదు.

* * * *

'ఒరేయి శ్రీధర్ మామయ్య ఉత్తరం వ్రాసేదురా'

Tel : Export. Phone : 153

ఏనుగు బ్రాండ్

INDIA

CKC

సి. కె. సి. బనియన్లు
ధరించుటకు హాయినిచ్చును.
అన్నిచోట్ల దొరకును.

తయారించువారు

The Carnataka Knitting Co.
Post Box No. 252
TIRUPUR-2.

'ఊ...ఏమిటీ వ్రాసేదేమిటి', అన్నాడు ఏదో రాసుకుంటున్న శ్రీధర్.

ఇంకేం వ్రాస్తాడూ, రాధ చదువైపోయింది, ఎదిగిన ఆడపిల్లను ఎన్నాళ్లు పెట్టుకోటం, తొందరగా ముహుర్తాలు పెట్టించమని.

'పెట్టించమను,......నన్నడగటం ఎందుకూ?' అన్నాడు కనుబొమ్మలు ముడిపడ్డట్టుగా మొహంపెట్టి.

'నిన్నడగటం ఎందుకూ అంటావేమిట్రా, నిన్నుగాక ఇంకెవర్ని అడగమంటావ్'

'అదేమిటమ్మా, పెళ్లికొడుకవడో వాళ్ళతో సంప్రతించాలి కానీ......'

'అదేమిట్రా...ఆ పెళ్లికొడుకవు నువ్వే కనుక....' అన్నా[illegible]ఆశ్చర్యంగా.

'ఆ...ఏమిటీ...నేనా....పెళ్లికొడుకని అని వికటంగా నవ్వుతూ, అదేమిటమ్మా నే నెప్పుడైనా రాధని చేసుకుంటానని చెప్పానా'

'చెప్పటమేమిటి, చిన్నప్పట్నుంచీ అనుకున్నదే కదా, నీకూ దానికీ పెళ్ళని, ఇప్పుడేమయిందని వద్దనుకున్నావ్, దానికి అందంలేదా, చదువు లేదా.'

'ఏమమ్మా నన్ను మరీ విసిగిస్తున్నావ్, నే నెప్పుడూ రాధ నా ఉద్దేశంతో చూడలేదు, ఇంకో సంభంధం చూసుకోమని చెప్పు, అసలు నేనిప్పుడే పెళ్ళిచేసుకోను'

'అయినా నేచెప్పి లాభంలేదు, మీ నాన్నగారే చెప్పాలి నీకు,' అంటూ అక్కడనుండి వెళ్ళిపోయారు పార్వతమ్మ.

'హు...నాన్నగారు చెప్పినా, నువ్వు చెప్పినా, నా నిర్ణయం ఎప్పుడో అయిపోయింది, సుధని తప్ప ఇంకెవర్ని చేసుకోను, అనుకొన్నాడు మనసులో, వెళ్ళిపోతున్న తల్లివైపు చూస్తూ.

*　　*　　*　　*

కొడుకు దగ్గరనుండి సరాసరి రఘురాంగారి గదిలోకి వెళ్ళింది పార్వతమ్మ. రఘురామ్‌గారు సీరియస్‌గా పేపరు చదువుతున్నారు. ఆ సమయంలో....

'ఏమండీ...' అని పిల్చింది పార్వతమ్మ.

'ఆయన వెంటనే పలక్కపోవటంతో,ఏమండోయ్... మిమ్మల్నే...ఏమిటి పేపర్లో వుంది. అంత పిల్చినా పలక్కుండా'

'ఏమిటే...అబ్బ...ఏదో చదువుతున్నా నా' అన్నారు విసుగ్గా.

'ఏమిటో తండ్రీ...కొడుకు నన్నుచూస్తే నేవిసుగు పోతారేంటి' అంటూ లేవబోతున్న ఆవిడ చెయ్యిపట్టి కూర్చోబెడుతూ.

చెప్పుదూ......ఏమిటో అన్నారు ప్రసన్నంగా మొహంపెట్టి, ఆవిడ కెక్కడ కోపంవచ్చిందో అని.

మా తమ్ముడు ఉత్తరం వ్రాశాడండీ, రాధని శ్రీధర్‌కి చేసుకోమని.

'అవా, మరి వాడితో సంప్రదించావా' అన్నారు.

వాడినడిగితే వాడు చేసుకోనంటున్నాడండీ, అంటూ శ్రీధర్ చెప్పినవన్నీ చెప్పారు,

'అలాంటప్పుడు మనమేం చెయ్యగలం చెప్పు, పార్వతీ వాడికీ వయసొచ్చింది. వాడికి మనం చెప్పతలసినవాళ్ళం కాదు. అయినా వాడ్ని కొంచం ఆలోచించుకోనీ, తరువాత వాడే ఒప్పుకుంటాడు' అని నచ్చచెప్పి ఆవిడని అక్కడ్నుంచి పంపివేసారు...

*　　*　　*　　*

వరండాలో కూర్చొని ఏదో ఆలోచిస్తున్న పార్వతమ్మ...'అత్తయ్యా' అంటూ చేతిలో బాగ్‌తో వచ్చిన రాధని చూసి ఆశ్చర్యం కల్గింది. రామ్మా రా...అంటూ, ఏం ఒక్కర్తివే వచ్చావ్, నాన్న రాలేదూ...అంటూ ఇంట్లోకి తీసుకెళ్ళింది.

'లేదత్తయ్యా, నాకు ఈ వూళ్ళో కొంచంపనుండి వచ్చేనత్తా' అంటూ అక్కడి విశేషాలేవో చెప్పసాగింది.

మేనకోడల్ని చూసిన ఆవిడ ఆనందానికి హద్దులు లేవు.

అత్తా కోడళ్లు ఇద్దరూ ఒకటే కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు; రాధకి మాత్రం ఆవిడతో మాట్లాడుతున్నదన్నమాటే కానీ, ఆ స్తమానం వీధి గుమ్మంవైపు చూస్తోంది, శ్రీధర్ రాక కోసం.

'అంతలోకి, హాల్లో రాధా ఏమిటి ఇంతహటాత్తుగా' వుత్తరం పత్తరం ఏం లేకుండా వూడిపడ్డావ్; అంటూ పలకరించాడు శ్రీధర్.

అతనివైపు చూసి చిరునవ్వు నవ్వి, తలదించేసుకొంది.

ఆ రోజంతా శ్రీధర్, సుధ, పార్వతమ్మ సరదాగా కబుర్లతో గడిపేసారు.

భోజనాలయ్యాక ఎవరా గదుల్లోకి వాళ్లు వెళ్ళిపోయారు.

*　　*　　*　　*

మంచంమీద పొర్లుతున్న శ్రీధర్‌కి ఒకటే ఆలోచనలు ముసురుకొన్నాయి, రాధ ఇంత తొందరగా ఎప్పుడూ రానిది ఎందుకు వచ్చిందీ? కొంపతీసి తన్ను ప్రేమించటం లేదుకదా! తనా ఉద్దేశంతో ఎప్పుడూ చూడలేదే, ఈ రోజంతా రాధతో మాట్లాడినంత సేపూ, ప్రక్కన పుట్టినచెల్లెలు ఎప్పుడేన వస్తేఎంత ఆనందంగావుంటుందో

అలాంటి అనుభూతే కల్గింది తనకు, ఏమైనా రాధా నావుద్దేశంతో చూడలేదు తను. అనుకుంటూ నుదురు రాసుకొన్నాడు శ్రీధర్ బాధగా, సుధని తప్పించి జీవితంలో ఇంక ఎవరినీ ఆ ఉద్దేశంలో చూడలేడిక, అనుకొంటూ తలగడాలో తలని దొర్లిస్తున్న శ్రీధర్–

'బావా!...'అన్న పిలుపుకి ఇటువైపు తిరిగాడు, ఎదురుగా రాధ నిల్చొనివుంది.

'ఏం రాధా.' రా... ఇలా వచ్చి కూర్చో అన్నాడు తను లేచి కూర్చుంటూ.

'ఏంలేదు' బావా...నీతో ఒక విషయం చెప్దామని, అంటూ చేతివేళ్ళవైపు చూచుకుంటూ నిల్చుంది.

'అయితే చెప్పు' నీ సందేహం ఏమిటీ అంటూ, అలా అన్నాడే కాని, తనకి మనసులో బాధగానే వుంది ఏమని చెప్తుందో అని.

'అది కాదు బావా'...అమ్మా...నాన్నా, నాకు పెళ్ళిచేస్తానంటున్నారు.

'నీ కిష్టంలేదా...'అని అడిగాడు శ్రీధర్.

అది కాగు బావా......వాళ్ళ ఉద్దేశం ఏమిటంటే నీకిచ్చి చేద్దామని, అంటూ ఆపేసింది.

ఆతృతగా వినసాగేడు శ్రీధర్, ఊ...చెప్పుఅన్నాడు కంగారుగా.

'నన్నే ఉద్దేశంతో చూస్తున్నావో చెప్పు ముందు' అనడిగింది రాధ.

'అదేమిటి రాధా అలా అడుగుతున్నావ్'

'ఏం కాదు, నిజంగా నేనంటే నీ కెలాంటి భావం ఉందో చెప్పు' అంది రాధ.

నిజంగా చెప్పాలంటే నాకు ప్రక్కన పుట్టిన తోబుట్టువు లెవరూ లేరు రాధా, చిన్నప్పుడుమా ఇంట్లో నాతో కలసి ఆడుకొనే దానివి. నిన్ను అల్లరిచేస్తే కొట్టేవాడిని, ఏడిస్తే లాలించే వాడిని, అప్పట్లో నువ్వు నాకు మరదలవన్న వూహే వుండేది కాదు. నువ్వేమనుకొన్నా నువ్వు అప్పచెల్లెలాంటి దానివే. అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ, కూడా, నిన్నావుద్దేశంతోటే చూస్తున్నాను. ఇందులో నా తప్పేమైనా వుంటే క్షమించురాధా...అంటూ రాధ రెండుచేతులూ పట్టుకొన్నాడు శ్రీధర్.

రాధ నీళ్లు నిండిన కళ్ళతో శ్రీధర్ వైపుచూస్తూ, పట్టలేని ఆనందంతో, ఎంతో మంచివాడవు బావా! నా మనస్సు గ్రహించేవు, నే నెంత అదృష్టవంతురాలనో, నీలాంటి బావను పొందినందుకు, అంటూ చేతులు విడిపించుకొని దూరంగా జరుగుతూ, అయితే విను బావా, నేనెందుకింత అర్జంటుగా ఇక్కడికి వచ్చానో చెప్తాను.' అంటూ చెప్పసాగింది.

'బావా నే కాలేజీలో చదివే టప్పుడు, మా కెమిస్ట్రీ లెక్చరర్ రమేష్‌ను ప్రేమించాను. ఆయన చాలా మంచివారు నీలానే. ఈ రెండుసంవత్సరాలై ఎవరికీ తెలియదు మాసంగతి, ఇప్పుడేమో, అమ్మా, నాన్నాకూడా నీకిచ్చి నన్నెలాగైనా పెళ్ళిచెయ్యాలని వాళ్ల వుద్దేశం, వాళ్ళకిగాని ఈ సంగతి చెప్పేనంటే, నా పెళ్ళికి ఒప్పుకోరు, ఇక్కడకు నన్నొక్కర్తినీ రానియ్యరు కూడా... అందుకే వాళ్ళకేమీ ఈ విషయాలు చెప్పకుండా నిన్ను చూడాలని వుంది అని చెప్పి వచ్చేను. కాని ఇంత సులభంగా ప్రాబ్లం సాల్వ్ అవుతుందని కలలో కూడా అనుకోలేదు, అంటూ శ్రీధర్ వైపుచూసింది.

'పిచ్చి రాధా...నీ బావమనసు నీకు తెలియదమ్మా? నిన్ను చిన్నప్పట్నుంచి ఎలా చూసేవాడినో' నీవివాహం రమేష్‌తో చేసే పూచీనాది. సరేనా...ఇక పోయి పడుకో...రమేష్ గూర్చి కలలో కంటూ...అంటూ తల నిమిరేడు. (సశేషం)

SOLVE YOUR WATER PROBLEM
With
'SSF' DOMESTIC PUMPSETS



Specialists in Producing
Single phase monoblocs,
Single phase Motors,
Jet pumpsets.

*Manufacturers:*
SREE SRINIVASA FOUNDRY
Ammankulam Road,
P. N. Palayam, COIMBATORE-18.
Phone: 31701